# 52

# బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు

## (17:1-6, 9, 15, 18)

సాయంకాలం పెందలకడ నీవు TV దగ్గర కూర్చున్నావు: “ఛానల్ 6 న్యూస్ కొరకు ఈ ప్రోగ్రామును జాగుచేస్తున్నాం. Cedar Ridge పట్టణాన్ని పెను తుఫాను తుడిచివేసింది. వివరాలు 10:00 గంటలకు” అని ఎనౌన్సర్ వెళ్లిపోయింది. తరువాత సాయంకాలం కమర్షియల్ బ్రేకులో, జరిగిన కొంత వినాశనాన్ని చూపుతూ, కొద్ది వివరాలే యిస్తూ, “పూర్తి వివరాలు 10:00 గంటలకు” అని మాట యిచ్చింది. సాయంకాలం 10:00 గంటలకు ఆ పెను తుఫానును గూర్చిన పూర్తి వివరాలు యివ్వబడ్డాయి – జరిగిన చావులు, నష్టము, Cedar Ridge సమాజం[1] మీద దాని ప్రభావం ప్రదర్శించబడింది.

మహా బబులోను నాశనం విషయంలో ప్రకటన గ్రంథమందు ఆలాటి దృశ్యమే మనకుంది: 14వ అధ్యాయంలో, ఒక దేవదూత ఆకాశము మధ్యను ఎగురుతూ, “మోహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యమును సమస్త జనులకు త్రాగించిన యీ మహా బబులోను కూలిపోయెను కూలిపోయెను అని చెప్పెను” (8 వ.). బబులోను గుర్తింపబడడం గాని, వర్ణింపబడడం గాని జరుగలేదు. దాని పతనాన్ని గూర్చిన వివరాలు ఏమియు యివ్వబడలేదు. కేవలం వట్టి ప్రకటన మాత్రమే మనకుంది.

బబులోను నాశనంచే 16వ అధ్యాయంలోని ఉగ్రత పాత్రలు శిఖరాగ్రం చేరుకున్నాయి: “ప్రసిద్ధమైన మహా పట్టణము మూడు భాగములాయెను, అన్యజనుల పట్టణములు కూలిపోయెను, తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని సముఖమందు జ్ఞాపకము చేసిరి” (19 వ.). ఈ భాగంలో బబులోను పట్టణంగా చిత్రింపబడింది. దానితో దేవుడు అసంతోషంగా ఉన్నట్టు విదితమైయుంది, కాని అనేక ప్రశ్నలు జవాబులు లేక మిగిలియున్నాయి: “బబులోను ఒక నిజమైన పట్టణం, అయితే, అది ఏ పట్టణము?”; “దేవుని ఉగ్రతకు పాత్రమవ్వడానికి బబులోను చేసిన పని ఏమి?”; “ఖచ్చితంగా అది ఎలా నాశనం చేయబడుతుంది?”

చివరికి, 17నుండి 19 అధ్యాయాలవరకు, మహా బబులోను నాశనానికి సంబంధించిన “పూర్తి వివరాలు” మనకియ్యబడ్డాయి: 17వ అధ్యాయంలో ఈ బబులోను ఎవరు (ఏమి) అనే వివరణ మనకుంది. 18వ అధ్యాయంలో దాని పతనం కొట్టవచ్చినట్టు

చిత్రింపబడింది. 19వ అధ్యాయంలో, దాని పతనాన్ని గూర్చి పరిశుద్ధులు ఉల్లసించడాన్ని మనం చూస్తాం.

17వ అధ్యాయపు మొదటి ఆరు వచనాలమీద ఈ పాఠం కేంద్రీకరింపబడింది. మహా బబులోను ఎవరో మనం గుర్తించగోరతాం: ఆమె ఎవరైయుండింది, ఆమె ఎవరైయుంది. అపవాది ఏర్పాటులో (ప్లానులో) బబులోను యొక్క ఏకైన స్థానాన్ని మనం ప్రత్యేకించి నొక్కి చెప్పగోరతాం: అది సాతాను యొక్క మూడవ మిత్రము. మొదటి మిత్రుడు సముద్ర మృగము (సాధారణంగా "మృగము" అని పిలువబడింది); రెండవది భూ మృగం ("అబద్ధ ప్రవక్త" అని కూడ అది పిలువబడింది); మహా బబులోను మూడవది. మృగము (యోహాను కాలంలో, రోమా సామ్రాజ్యం) అపవాది ఉపయోగించుకునే ఒక విధానాన్ని సూచిస్తుంది: *భయపెట్టడం.*[2] అబద్ధ ప్రవక్త (యోహాను దినాల్లో, చక్రవర్తి ఆరాధనను అమలుచేసే ఏజెన్సీస్) సాతానుచే ఉపయోగింపబడిన రెండవ విధానాన్ని సూచిస్తుంది: *మోసగించడం.*[3] మహా బబులోను మూడవ పంథాను సూచిస్తుంది: *చెరిపి వేయడం.*

నీ హృదయం (నీ అంతరంగపు వ్యక్తి) వివేకము, ఉద్వేగము, మరియు చిత్తము అనేదానితో నిర్మింపబడ్డాడు. అపవాది భయపెట్టి నీ చిత్తాన్ని వంచాలనుకుంటాడు. అది పని చేయకపోతే, మోసంతో నీ వివేకాన్ని మల్చాలనుకుంటాడు. అయినా, నీవు యింకా మొండిగా ఉండి ఒత్తిడికి లొంగకయు, తన అబద్ధాల విషయంలో ఎక్కువ (సెన్‌సెటివ్) చురుకుగా ఉన్నట్టయితే, వాడు వదలిపెట్టడు: అతనికి యింకా మహా బబులోను ఉంది, నీ ఉద్వేగాలలో అంధకారపు భాగాలకు విన్నవించుకుంటాడు. వాడు నిన్ను చెరపజూస్తాడు – తాను ఓడిపోయిన దానికంటె ఎక్కువసార్లు అది చెరపజూస్తుంది.

బబులోను భయంకరమైన శత్రువు. "బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు" అని ఈ పాఠానికి పేరు పెట్టాను. ఈ పేరుకు ఉద్దేశింపబడిన తాకుడు కొరకు, "బబులోను" అనడానికి బదులు ఆకర్షణీయమైన స్త్రీ పేరు పెట్టు.[4] నీ ప్రియమైన భార్యను కాక వేరొకరిని తీసికో. మన ఉద్దేశం కొరకు, లోకపు చెరిపే స్త్రీని గూర్చి తలంచు. ఆ వ్యక్తి నిన్ను చెరపడానికి ప్రయత్నించితే ఏమౌతుంది? దేవుని యొక్కయు మనుష్యుల యొక్కయు చట్టాలను అతిక్రమించడానికి నిన్ను లాలన చేస్తే ఏమి జరుగుతుంది? నీవు ఎలా సంధిస్తావు?

మన లేఖన భాగాలనుండి తీయబడిన మూడు సత్యాలమీద ఈ పాఠం దృష్టి నిలుపుతోంది. బబులోను యొక్క మరణకరమైన సొగస్సులను ప్రతిఘటించడానికి నీవు నేను ఈ మూడు సత్యాలను ఎరుగవలసినవారమై ఉంటాం.

## తన కోరదగినతనాన్ని కాదనవొల్లపడదు

## (17:1-6, 9, 15, 18)

లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది, "ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో ఒకడు వచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను, 'నీవిక్కడికి రమ్ము' " (1ఎ వ.). ఆ యేడుగురులో ఈ దూత ఎవరో మనకు తెలియదు.[5]

**శోధించునది**

"విస్తార జలములమీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనుపరచెదను" అని దూత యోహానుతో అన్నాడు (1బి వ.).[6] 5వ వచనంలో ఈ "మహా వేశ్య," "మహా బబులోనుగా" గుర్తింపబడింది. "విస్తార జలములు" అనేదానికి తరువాత దూత అర్థం చెప్తున్నాడు: "–ఆ వేశ్య కూర్చున్న చోట నీవు చూచిన జలములు ప్రజలను, జన సమూహములను, జనములను, ఆయా భాషలు మాటలాడువారిని సూచించును" (15 వ.).[7] ఆ విభజన నాల్గు రకాలు "ప్రజలు, జన సమూహములు, జనములు, భాషలు" ప్రతివానిని చేర్చుతుంది.[8] "కూర్చున్న" అన్న మాట మహా వేశ్య అలజడిగానున్న లోకం యొక్క పామర జనులను ఏలుబడి చేస్తున్నట్టు సూచిస్తుంది.

"వేశ్య" అనే పదం ఎప్పుడు ఉపయోగింపబడిందో, అప్పుడే దాని వ్యాపారం చెరపడం అని తెలిపోయింది. (వేశ్య చర్యలు చెరిపేవి అనేదాని విషయంలో సందేహం ఉంటే – సామెతలు 5, 7, మరియు 9లను చదువు.) తన వృత్తిలో అది విజయాన్ని అనుభవిస్తున్నట్టు 2వ వచనం నొక్కి చెప్తుతుంది: "భూ రాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి" (2ఎ వ.).[9] "భూ రాజులు" లోకం చుట్టునున్న పలుకుబడి గల ఏలికలు[10] వారు ఎక్కడికి నడిపింపబడ్డారో, వారి జనులు సహా వారిని వెంబడించారు: "భూ నివాసులు ఆమె వ్యభిచార మద్యముతో మత్తులైరి"[11] (2బి వ.). శోధనను ఎదిరించడాన్ని సారాయి కొంతవరకు తగ్గిస్తుంది. ఈ మహా వేశ్యకు తన వ్యాపారంలోని ప్రతి ట్రిక్కు తెలుసు.

అప్పుడు దూత అపొస్తలుని "**ఆత్మ**వశుడనైన నన్ను అరణ్యమునకు కొనిపోయెను" (3ఎ వ.).[12] యోహాను ఆత్మవశుడుగా ఉంటూ ఉన్నాడు.[13] 12వ అధ్యాయంలో దేవునిచే కాపాడబడడానికి కొనిపోబడిన స్త్రీ ఉన్న అరణ్యమే యిది (12:14). మహా వేశ్యనుండి కాపాడబడడానికి యోహాను అక్కడికి కొనిపోబడియుండవచ్చు. ఆ దృష్టినుండి ఒకవేళ అతడు విషయాన్ని స్పష్టంగా చూడగలిగియుండవచ్చు.[14]

అక్కడికి వెళ్లినంతనే, అతడు ఆశ్చర్యమైన ఒక దృశ్యాన్ని చూచాడు: "దేవదూషణ నామములతో నిండుకొని, యేడు తలలును పది కొమ్ములునుగల ఎఱ్ఱని మృగము[15] మీద కూర్చుండిన యొక స్త్రీని చూచితిని" (3బి వ.). ఆమె కూర్చున్న ఎఱ్ఱని మృగము 13వ అధ్యాయంలో ప్రస్తావించబడిన మొదటి మృగమే:[16] "... పది కొమ్ములును ఏడు తలలును గల యొక క్రూరమృగము సముద్రములోనుండి పైకి వచ్చుట చూచితిని" (13:1).[17] ఈ మహా భయంకరమైన మృగానికి సంబంధించిన మరి కొన్ని వివరాలు 17వ అధ్యాయం కలుపుతోంది: తన యజమాని మహా ఘటసర్పమువలె వాని రంగును ఎఱ్ఱనిదే (అపవాది) (12:3).[18] ముందుగా, దేవదూషణకరమైన నామములు వాని తలమీదనే ఉండేవి గాని, యిప్పుడు అతడు దేవదూషణతో నింపబడ్డాడు.[19] మరల, "పై కూర్చుండుట" ఏలుబడిని, వశమును సూచిస్తుంది: అనుభవంగల రౌతు తన గుఱ్ఱాన్ని అదుపులో ఉంచుకొన్నట్టు ఆ స్త్రీ మృగాన్ని అదుపులో ఉంచుకొంది.[20]

ఆ స్త్రీయే 4, 5ఎ వచనాలలో వర్ణించబడింది: "ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడినదై,

ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తనచేత పట్టుకొనియుండెను. దాని నొసట దానిపేరు ... మర్మము,[21] ... **మహా బబులోను** ... ." (పేజీ 169 చూడు.)

ధూమ్రరక్తవర్ణములుగల వస్త్రము రాజరికపు, గొప్పవారు[22] ధరించుకునేది. బంగారము, రత్నములు, ముత్యములు ధనికులు మాత్రమే వేసికోగలరు. బబులోను "రాణిగా" అలంకరింపబడింది (18:7). ఇది చౌకబారుగా వీధుల్లో నడిచేది కాదు; ఆమె ఉన్నతమైన సమాజంతో కలిసి తిరుగుతుంది. నేడు, నవ నాగరికమైన, మాట్లాడి విసికించే, క్షీణ దశకు వచ్చే "జెట్ సెట్." T. V. ప్రోగ్రాంలో "ధనిక, పేరుగాంచిన జీవిత విధానాల్లో" ప్రదర్శన యిస్తుంది.

**పట్టణం**

మనం సాగిపోడానికి ముందుగా, ఈ "మహా వేశ్యను" మనం గుర్తించవలసియుంది. మన లేఖన భాగంలో మాటి మాటికి అది "బబులోనని" పిలువబడింది.[23] ప్రాచీన దినాల్లో మెసొపొతమియా పట్టణమైన బబులోను బహుగా ఎరుకైన పట్టణమైయుండేది. అక్కడ "బస్తీ విలాసం, పాండిత్యము, వర్తకము మొదట శ్రద్ధతో నిర్వహింప నారంభమై మనుష్యుల దృష్టిని చూరగొంది."[24] అది "ప్రపంచ రాజ్యం యొక్క రాజకీయ మతపరమైన రాజధాని నగరైయుండి, నైతిక దుర్నీతికి ప్రసిద్ధిగాంచినదైయుండేది."[25] యూదుని మనస్సుకు, బబులోను భక్తిహీనతకు దేవుని ప్రజలను ద్వేషించడానికి ప్రతి నామమైయుండేది. బబులోనీయులు క్రీ.పూ. 586లో యెరూషలేమును నాశనం చేశారు. ఇశ్రాయేలీయులను పట్టుకొని వారిని పరదేశం తీసికొనిపోయారు. "మహా బబులోను" అనే ప్రయోగం దానియేలు 4:30నుండి వచ్చింది. దాని అసలైన విలువను గాక, ఊహించబడిన ప్రాముఖ్యతను అది సూచిస్తుంది.

బబులోను (స్పిరిట్) స్వభావం గల పట్టణం, ఆలాటి పట్టణాన్ని పరిశుద్ధాత్మ మనస్సులో ఉన్నట్టు ఏ సమస్యా లేదు (18 వ.; 16:19). ప్రశ్న ఏమంటే, "ఏ పట్టణం?" దానికి జవాబు చెప్పడానికి, "భూ రాజులనేలు ఆ మహా పట్టణమేనని" (18 వ.). యోహాను పాఠకుల మనస్సుల్లోనికి ఏ పట్టణం వస్తుందో మనం అడుగవలసియుంటుంది. అర్హత పొందిన ఒకే పట్టణం, రోమా పట్టణం. ("ఏలుచున్న," "ఏలు" అనే పదం వర్తమాన కాలంలో ఉన్నట్టు గమనించు; ప్రకటన వ్రాయబడే కాలంలో ఏలుతున్న మహా పట్టణం.) James Efird యిలా రాశాడు, "తేటగా ఆ స్త్రీ రోమే ... అతడు చిత్రాన్ని గీచి పెద్ద అక్షరాలతో కాగితం అంటించియున్నట్టయితే, యింతకంటె మరి విదితంగా చేసియుండేవాడు కాడు."[26]

ఆది పాఠకులకు ఈ విషయంలో ఏదేని ప్రశ్న ఉండియున్నట్టయితే, 9వ వచనంలో ఉన్న సూక్ష్మం కాని "హింట్" దాన్ని తొలగిస్తుంది: "ఆ యేడు తలలు ఆ స్త్రీ కూర్చున్న యేడు కొండలు." Henry Swete యిలా రాశాడు, "ఈ మాటల భావానికి న్యాయ సమ్మతమైన ఏ సందేహం ఉండనక్కర లేదు. రోము యొక్క యేడు కొండలు లాటిన్ కవులతో [చిత్రం] కామన్ ప్లేస్. ..."[27] Homer Hailey ఏకీభవిస్తున్నాడు: "రోము నిర్మింపబడిన టైబెరును హద్దు చేసికొన్న ఏడుకొండలు రోమా కవులకును, రచయితలకును

దీర్ఘ కాలంగా చర్చనీయాంశమైయుండేది … యోహాను పాఠకుల మనస్సుకు వెంటనే రోమా పట్టణం తట్టేది."[28]

మహా బబులోను రోము పట్టణాన్ని సూచిస్తున్న సంగతి నమ్మని రచయితలు సహితం – ఈ ఆలోచనయే ఆది క్రైస్తవుల మనస్సులకు వస్తుందని అంగీకరిస్తారు. యోహాను పాఠకులు రోమును గూర్చి ఆలోచించాలని పరిశుద్ధాత్మ ఉద్దేశింపకపోయినట్టయితే, "నేను రోమును ఉద్దేశించ లేదు" అని ఆయన కలిపియుండేవాడే. Bruce Metzger యిలా గుర్తించాడు, "బబులోను యూదుల బబులోనుగా ఉంది. చెరిపివేయు విలాసమునకును, దుష్టత్వానికిని మూలమై, ఊటయై కామ సంబంధమైన భౌతిక వాదంతోను, స్వార్థపరత్వంలో జీవించడమైయుంది."[29]

**శోధన**

ఏదియెలాగున్నా, "దాని దుష్టత్వపు విగ్రహారాధనతోను, పాడుచేసే చక్రవర్తి ఆరాధనతోను ప్రాచీన పట్టణమైన రోముకంటెను మిన్నగా మహా బబులోను సింబలైజ్ చేస్తుంది. యుగములలో గుండా దాని ఆయా రూపాల క్రింద దేవుని నిరాకరించే లోకము యొక్క శక్తులకును, సమస్త ప్రభావములకు (పలుకుబడులకు)ను అది సింబలైయుంటుంది."[30] అని చెప్పిన Frank Packతో మనలో అనేకులు ఏకీభవిస్తారు.

మన ఆరంభ స్థలము పట్టణమైనందున, నా మనస్సుకు తోచే తొలి వర్తింపు ఏదంటే – నేను సందర్శించినవాటిలో పెద్ద పట్టణం – కళకు, నాగరికతకు కేంద్రం మాత్రమే కాదు, దుష్టత్వానికిని, చెడుగుకును ఊటయునైయుంది. యౌవ్వనులు (కొందరు అంత యవ్వనస్థులు కారు) "పెద్ద పట్టణముల" సైరన్ పిలుపు విని అక్కడికి కదిలారు, త్వరలోనే దాని జీవిత విధానాన్ని కౌగలించుకున్నారు. ఈ ఉదాహరణలను హెచ్చువేసి తెలుపవచ్చు.

ఏదియెలాగున్నా, మనం గ్రహించవలసిందేమంటే, మహా గుణించి చెరపబడడానికి గాను న్యూయార్క్ పట్టణానికి, లాస్ ఎంజెలెస్, లండన్, పారిస్‌వంటివాటిలోనికి వెళ్లవలసిన అవసరమే లేదు. ఉల్లాసము, సౌఖ్యము, లాభము అనేవి జీవితపు ప్రాథమిక గమ్యాలుగా ఉన్నప్పుడు, మహా బబులోను ఎక్కడైనా, ప్రతి చోట ఉన్నది. నీవు ఉండేది చెన్నైలోనైనా, ముంబైలోనైనా, "ఇరుకును, సంకుచితములునైన దారినుండి" ఆకర్షించ ప్రయత్నించి వేశ్య నీ చెవిలో గుస గుసలాడుతోంది (మత్తయి 7:14 చూడు; KJV). బబులోను ఆకర్షణలను గూర్చి Clarence Macartney రాశాడు:

> ఓ లోకమా, ఓ లోకమా, నీవు ఎంత మోసగత్తెవు! … నీ ఉబ్బించు మాటలతో చెరిచావు, రంగు వేసికొన్న నీ ముఖంతో మమ్ము మంత్ర ముగ్దులను చేశావు, మా అంధత్వపు ప్రేరేపణలోను నీ కొరకై మండుతున్న ప్రేమలో మేముండేలా, నిజము కాని చెరుపు చేసే క్షణిక సంతోషాల కొరకు, మేము ఆనందంగా మా ఆత్మలను అమ్ముకుంటాం, మా దేవుని మరచిపోతాం. మా ప్రభుని మరల సిలువ వేస్తాం, నిత్య సంతోషము యొక్క మా నిరీక్షణలను కోల్పోతాం.[31]

బబులోను నీ బలహీనతలను ఎరుగునని (యాకోబు 1:14) వాటిని సొమ్ము చేసికొంటుందని ఎన్నడూ సందేహింపకు.

చెరపబడకుండ ఉండాలంటే, శోధన శోధిస్తుందని, పాపము ఆనంద దాయకం కావచ్చునని, వద్దని ఆజ్ఞాపింపబడింది ఆకర్షణీయంగా ఉంటుందని మొదట గ్రహించాలి. కామపు ఉల్లాసియైన బబులోనును చూచినప్పుడు అపొస్తలుడే "బహుగా ఆశ్చర్యపడితే" (ప్రకటన 17:6; NLT),[32] నీవు నేను దిమ్మదిరిగి పడిపోయేవారమే. "దొంగిలించిన నీళ్లు తీపి చాటున తినిన భోజనము రుచి" అని అది గుస గుసలాడినప్పుడు (సామెతలు 9:17), మనం వెనుకాడ తెగించం. దీర్ఘకాలం క్రిందట యోసేపువలె మనం "పారిపోవాలి" (2 తిమోతి 2:22; ఆదికాండము 39:12).

## దాని దిగజారిన స్థితిని మనం సందేహింప కూడదు (17:1, 4-6)

చెరపబడకుండ ఉండాలంటే, ఉపరితలం క్రింద ఉన్నదానిని, మెరయుచున్న దానిక్రింద దాగియున్నదానిని మనం చూడగలగాలి.

### నీచమైన

మెరిసేదాని క్రింద, బబులోను "మహా వేశ్య" తప్ప మరేమీ కాదు (1 వ.; KJV). దానిని గూర్చి Michael Wilcock ఈలాటి చిత్రాన్ని (ప్రెసెంట్ చేశాడు) యిచ్చాడు:

> ... [బబులోను] తన (ఒల్లంతటిమీద) దాని అంతటిమీద వ్రాసుకున్నదేమంటే జారత్వము, జారత్వము, జారత్వము. ఈ పదం యొక్క గ్రీకు మూలాన్ని అంతగా ఎరిగినవారం కాము, *porn-;* యోహాను దీన్ని అయిదుసార్లు వల్లించాడు,[33] అది రుచిగా ఉన్నందున కాదు కాని అసహ్యమైన రుచిని వ్యర్థంగా ఊసివేసే ప్రయత్నంగానే.[34]

ప్రాచీన రోములో తలకట్టు ఫేషన్‌కు చిల్లరి వస్తువు, రోము యొక్క వేశ్యలు అందరికి ఎరుక చేసికొనే భాగంగా తలకట్టు వినియోగించేవారు. ఈ వేశ్య యొక్క నొసటిమీద, దాని పేరు వ్రాయబడింది:[35] **"వేశ్యలకును భూమిలోని ఏహ్యమైనవాటికిని[36] తల్లియైన మహా బబులోను"** (5 వ.). (అది కేవలం వేశ్య మాత్రమే కాదు; తన పిల్లలు వేశ్యలై ఉండాలని వారికిని బోధిస్తుంది.)

ఇటీవల సంవత్సరాలలో – నాటికలలోను, పుస్తకాల్లోను, టి.వి. ప్రోగ్రాములలోను – వేశ్యను అనుకూలమైన వెలుగులో చూపడానికి చెప్పుకోదగినంత ప్రయాస జరిగింది.[37] ఏది కాకపోయినా, ఎల్లప్పుడు ఎలాగుందో బైబిలు స్థితి అలాగే మిగిలిపోయింది: వేశ్యా సాంగత్యం పాపం – మారుమనస్సు పొంది దానినుండి మరలకపోతే పాపం ఆత్మను నాశనం చేస్తుంది.[38]

బబులోను యొక్క వ్యభిచార కార్యకలాపంలో లైంగిక జారత్వం తప్పక చేర్చబడి యుంటుంది. కాని అది దానికే పరిమితియై ఉండలేదు.[39] "ఉత్తమమైన గంభీరమైన సమస్తానికి అధికారము విలాసము[40] అనే ప్రశ్నార్థకమైన కోర్కెలకు వేశ్యా వృత్తి జరిగించినట్టు మహా వేశ్య దోషురాలైయుంది."[41] పాత నిబంధనలో, "వేశ్య" అనే పదం

– లోకానికి తమ్మును తాము అమ్ముకొన్న ఎవరికైనా వర్తింపజేయబడేది: నీనెవె యుద్ధ విజయపు వేశ్య (నహూము 3:4).[42] తూరు వర్తకపు వేశ్య (యెషయా 23:8, 17). బబులోను విలాసాల రాణి (యెషయా 47:5). మతపరమైన వ్యభిచార విషయంలో యెరూషలేము దోషి (యెషయా 1:21; యిర్మీయా 2:20; యెహెజ్కేలు 16:15, 23–29; హోషేయ 9:1). ఈ లోకపు దేవతలకొరకు ప్రభువును విడిచిపెట్టితే, ఆయన చట్టాన్ని మనం అతిక్రమించడం మాత్రమే కాదు, ఆయన హృదయాన్ని సహితం పగలగొట్టినవారమైయుంటాం.

17వ అధ్యాయంలోని వేశ్యకును 19, 21 అధ్యాయాల్లో ఉన్న పెండ్లి కుమార్తెకును మధ్య తారతమ్యం చూపబడింది:[43] వేశ్య ఐశ్వర్యంతో అలంకరించుకొంది, పెండ్లి కుమార్తె నీతితో అలంకరించుకొంది. వేశ్య కామంచేత మరులుకొల్పబడింది; పెండ్లి కుమారి ప్రేమచే కదిలింపబడింది. వేశ్య కాంట్రాక్టు ప్రకారం లైంగిక సంబంధాలను కుదుర్చుకొంటుంది; పెండ్లి కుమార్తె సమర్పణను బట్టి ప్రేమనిస్తుంది. వేశ్య తన్ను కేంద్రంగా నిలుపుకొంటుంది, పెండ్లి కుమార్తె తన భర్తయైన (యేసు) విషయమై ఆలోచన కలిగియుంటుంది.[44] వారిద్దరును శీలమునుబట్టి, స్థితినిబట్టి, గమ్యాన్నిబట్టి వేరైయుంటారు.

మైమరపించు సౌందర్య రూపునుండి రెండు వచనాలు బబులోనును ఊడబెరికి (చించి) తాను నిజంగా ఏమైయుందో బయలుపరచుతాయి: 4వ వచనంలో తాను బంగారు పాత్రను పట్టుకొని అందులో పొర్లి పారుతున్న మద్యమును త్రాగనిస్తుంది. దగ్గరగా పరీక్షించి చూస్తే, "ఏహ్యమైన కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్ర కార్యములతోను అది నిండియుంది." ఆ వేశ్య సరదానియ్యి చూపుతుంది, కాని తాను అసహ్యతనిస్తుంది.

తన నిజమైన శీలానికి సంబంధించి అత్యధికంగా వెల్లడిపరచిన ప్రతిపాదన 6వ వచనంలో కన్పిస్తుంది: "మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తముచేతను, యేసు యొక్క హతసాక్షుల రక్తముచేతను మత్తిల్లియుండుట చూచితిని" (6ఎ వ.). చెరిపివేసే తన చెడు కార్యాలను "పరిశుద్ధులును" "యేసు యొక్క సాక్షులును"[45] ప్రతిఘటించారు. ఇది వారిమీద కోపంతో మండిపడింది. తన "సౌందర్యానికి" ఆకర్షితులు కానివారిని హింసించుటయందును, చంపుటయందును పిశాచతుల్యమైన ఉల్లాసాన్ని పొందేది.

"చక్కనిది" "చక్కదనంతోనే చేస్తుంది" అని మా అమ్మమ్మ అనేది. ఆ మహా వేశ్య వెలుపలికి సౌందర్యంగా కనబడియుండవచ్చును గాని, దాని చర్యలు దాని అంద వికారాన్ని బయటపెట్టాయి.

**నగరం**

కైసరుల రోముకు "అంద హీనమన్న" పదాన్ని వర్తింపజేయడం కష్టం కాదు. దాని సొంత చరిత్రకారుల ప్రకారం, రోము దిగజారిన పీఠమైయుంది – దాపరికం లేక, బహిరంగంగానే అభ్యాసం చేయబడింది.[46] "లోకంలోని భయానకమైనవియు అవమానకరమైనవియు పోగై వసతి కలిగియున్న చోటు" అని రోమా చరిత్రకారుడైన టాసిటస్ అన్నాడు.[47] "రోతయైన మురికి కాలువయని" సెనేకా రోమును పిలిచాడు.[48]

"వేశ్యలకు తల్లి" అని రోము పిలువబడింది (NEB), ఎందుకంటె దాని భక్తిహీనమైన ప్రభావం లోకమంతటా వ్యాపించింది. Swete యిలా రాశాడు, "లోబరచబడిన జాతులన్నిటి *pornai* వేశ్యలందరు తన పిల్లలే; సమస్త దుర్గుణాలు రాష్ట్రముల మూఢనమ్మకాలన్నీ తన స్తనములయందు పాలు కుడిచినవే."[49]

పైగా, పరిశుద్ధులను వధించడానికి రోము బాధ్యత వహించింది. నీరో యొక్క అతిగా చేయబడిన పనులకు తన సొంత ప్రజలు విసుగుచెందారు. చక్రవర్తిని ఆరాధించ నిరాకరించడం మరణంతో శిక్షించే నేరమైయున్నట్లు డొమిషియన్ శాసనములు చేశాయి.

**రక్షణనిచ్చు**

మరల, వేశ్య అనేది రోముకంటె అధికమైనదాన్ని రిప్రెసెంట్ చేస్తుందని మనం అనుకున్నాం; మనకు ఎదురయ్యే ఏ శోధనకైనా అది ప్రతినిధియైయుంది. ఈ శోధనలచేత మనం చెరపకుండుటకు, అవి నిజంగా ఏమైయున్నాయో వాటిని చూడ బద్ధులమై యున్నాం. చట్ట విరుద్ధమైన, నిషేధింపబడిన ఆనందాలను వేశ్య వాగ్దానం చేస్తుంది. అయితే "దాని అడుగులు పాతాళమునకు చక్కగా చేరును" (సామెతలు 5:5బి). మైమరపించు సౌందర్యానికిని, మంచితనానికిని గతించిపోయేదానికిని, శాశ్వతమైన దానికిని మధ్యగల వ్యత్యాసాన్ని వివేచించు కన్ను కనిపెట్టగలదు. ఒకసారి తేటగా కన్పించితే, శోధనలు విసుగుపుట్టించేవిగా ఉంటాయేగాని ఆకర్షణీయమైనవిగా ఉండవు.

## దాని నాశనం ఆలస్యం కాదు (17:1)

మూడవది, మహా వేశ్యచేత చెరపబడకుండడానికి, దాని నాశనం నిశ్చయమని మనం గ్రహించాలి.

**చేటు**

దర్శనములో, దాని స్థితి అసూయపడేదిలా కన్పించింది; అది "సాధించినట్టే" కన్పించింది – కాని దర్శనం యొక్క ఉద్దేశంనుండి మనం దృష్టిని తొలిగించుకొనకూడదు. "మహా వేశ్యకు చేయబడు తీర్పు [శిక్షావిధి]ను" దేవదూత చూపుతున్నాడు (17:1). "వారు ఎంత పెద్దగా ఉంటే వారంత గట్టిగా పడతారు" అనే సామెత ఒకటుంది. ఆ సామెత గొల్యాతుకు సరిపోయింది. అది మహా బబులోనుకు సహితం తగియుంటుంది.

**రోము**

మొదటి శతాబ్దపు క్రైస్తవులకు, ఆ దర్శనం ఏమి చెప్పిందంటే, "ప్రదర్శనలు ఎలాగున్నా, రోము యొక్క దినాలు లెక్కింపబడ్డాయి." J. W. Roberts యిలా గుర్తించాడు, "సంఘం బహుగా భయపడిన – పట్టణం మరియు రోమా సామ్రాజ్యం యొక్క ముందుగా చెప్పబడిన నాశనం కాక యోహానుకు చూపబడినదానికి మరి ఏ యితర తీర్మానం సాధ్యం కాదు."[50]

**సంహారం**

నేడు జీవించే క్రైస్తవులకు, దర్శనం ప్రకటించేది ఏమంటే, "పాపభోగము" "గతించునదై" (హెబ్రీయులకు 11:25), దాని అంతమందు మరణాన్ని మాత్రమే తెస్తుంది (రోమా 6:23). గనుక ప్రతి దేవుని బిడ్డను అపొస్తలుడైన యోహాను యిలా అర్థించాడు,

ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును, తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును (1 యోహాను 2:15-17).

## ముగింపు

"మహా వేశ్యచే చెరపబడకుండుటకు, యేసుపై నీ దృష్టి నిలుపు" వంటి యితర సలహాలు యివ్వవచ్చు. ప్రస్తుతానికి, మన లేఖనం సూచించిన మూడు విషయాలను మనం నొక్కి చెప్తున్నాం: (1) పాపభోగాన్ని తక్కువగా అంచనా వేయకు; అది శోధిస్తుంది. (2) పాపం యొక్క నిజ స్వభావాన్ని అలక్ష్యం చేయకు; అది దిగజారునదైయుంటుంది. (3) నీవు ఈ లోకాన్ని ప్రేమించకు; అది గతించిపోవునది.

శరీరము యొక్క బలహీనతను పౌలు ఎరిగియున్నాడు (రోమా 7:14, 15). మానక అతడు తన శరీరాన్ని క్రమశిక్షణలో ఉంచి – దాన్ని లోబరచుకొనేవాడు – యితరులకు ప్రకటించిన తరువాత, తానే భ్రష్టుడై పోకుండడానికి (1 కొరింథీయులకు 9:27). శరీరంలో పౌలుకే పోరాటముండినట్టయితే, మరి మనకు ఎంత ఎక్కువగా ఉంటుందో!

మిడిల్ ఏజెస్‌లో, స్పెయిన్ దేశపు తప్పును విచారించేవారు "The Virgin" అని పిలువబడే హింసపెట్టు సాధనాన్ని వినియోగించేవారు. శోభాయమానమైన క్రిందికి దిగుచున్న అంగీని ధరించుకొనిన స్త్రీ రూపంలో అది ఉండేది. ఆహ్వానించే చిరునవ్వు దాని ముఖం మీద ఉండేది, మరియు దాని చేతులు చాపబడినట్టు ఉండేయి. "కన్యను ముద్దు పెట్టుకొనడానికి" దోషి ముందుకు నెట్టబడేవాడు. మరణకరమైన దాని చేతుల మడుపులోనికి వెళ్లేవాడు, దాగియున్న వంద కత్తులచే ఆ నేరస్థుడు పొడవబడేవాడు.[51] ఆలాగే, మహా బబులోను రమ్యమైన ముఖాన్ని పెట్టుతుంది, చట్ట విరుద్ధమైన లేక నిషేధింపబడిన విలాసాలను తనతో అనుభవించేలా అది జనులను ఆహ్వానిస్తుంది. ఏదియెలాగున్నా, చివరికి, వెయ్యి విచారములతో వారిని పొడిచి వారి ఆత్మలను నరకానికి పంపుతుంది (రోమా 6:23). అది నిన్ను పిలిచేటప్పుడు, పారిపో! (1 కొరింథీయులకు 6:18; 10:14; 1 తిమోతి 6:11; 2 తిమోతి 2:22.)[52]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఘటసర్పము యొక్క మూడవ మిత్రుడుగా నీవు చార్టులో దీన్ని చేర్చవచ్చు: ఈ మొదటి లైన్లో, "**మహా బబులోను** మహా వేశ్య అనియు." రెండవ లైన్లో నీవు "**శోధింపబడి ఆకర్షించబడవచ్చుననియు**" ("క్రైస్తవ వ్యతిరేక జీవిత విధానం"). మూడవ లైన్లో "తన లోక ఆకర్షణ అంతటితో **రోమా పట్టణం**." ఆఖరి లైన్‌లో "**చెరుపుట:** శరీర సంబంధమైన ఆకర్షణ" అనియు నీవు పెట్టవచ్చు.

ఈ పాఠానికి ఉపయోగింపబడదగిన యితర పేర్లు: "మహా బబులోను కూలిపోయెను"; "శోధన వ్యక్తీకరింపబడింది"; లేక "దుష్టత్వపు ముఖ తలము." "వేశ్యగా మారిన పట్టణం" అని William Barclay అన్నాడు. "మహా వేశ్య యొక్క పాలన నాశనము" అని Beasley-Murrayనుండి సేకరింపబడింది. "తప్పు చోట్లన్నిటిలో ప్రేమకొరకు చూచుట" అని తమాషాగా పెట్టవచ్చు.

---

సూచనలు

[1]టి.వి. ఉదాహరణ సరిపోకపోతే, శ్రోతలకు పరిచయం ఉన్నదానిని ఉదహరించు. [2]"తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో" అనే పాఠాన్ని రివ్యూ చేయి. ప్రత్యేకించి, రెండు మృగముల మీద (ఘటసర్పపు మిత్రులు) ఉన్న చార్టును తిరిగి చూడు (ఈ పుస్తకంలో వేరొక చోట కన్పిస్తుంది). [3]ఈ పుస్తకంలో ముందుగా కన్పించే "మహా మోసగాడు" అనే పాఠాన్ని రివ్యూ చేయి. ఆ చార్టుని, ఆ పాఠాన్ని తిరిగి రెఫర్ చేయి. [4]నీవు ఈ పాఠాన్ని క్లాసులోగాని ప్రసంగంలో గాని వాడినట్టయితే, మీ దేశంలో ఆకర్షణీయమైన స్త్రీ పేరు నీవు వాడవచ్చు. మహా బబులోను స్త్రీగా చిత్రింపబడినందున, నేను స్త్రీ పేరును ఉపయోగించాను. స్త్రీ శ్రోతల ప్రయోజనం కొరకు ఒక అందగానిని పేర్కొనవచ్చు. [5]ఎవని పాత్ర బబులోనుపై ప్రభావాన్ని కనుపరచిందో ఆ ఏడవ పాత్ర దూతయే యితడు కావచ్చు (16:17–19) – అయితే యిది ప్రాముఖ్యమైన వివరణ కాదు. ప్రాముఖ్యమైన విషయమేమంటే, మరొక స్త్రీని పరిచయం చేస్తూ, క్రీస్తువారి పెండ్లి కుమార్తెను 21:9లో ఆలాటి భాషనే ఉపయోగించాడు. ఈ యిద్దరు స్త్రీలను పోల్చ ఎదురు చూడబడ్డాం. దీనిమీద యింకా ఎక్కువ ఉండబోతుంది. [6]మహా బబులోనుపై ఉపయోగింపబడిన అలంకారం పాత నిబంధనలో యూఫ్రటీసుపై బబులోనును గూర్చి ఉపయోగించిన దానివంటిదే. ఉదాహరణకు, 1వ వచనాన్ని, యిర్మీయా 51:13తో పోల్చి చూడు. [7]వేశ్య రోము కాజాలదని కొద్దిమంది రచయితలంటారు. ఎందుకంటె విస్తార జలములపై రోము కట్టబడలేదు. అది ఎలాగున్నా, అక్షరార్థమైన నీళ్లను పరిశుద్ధాత్మ సూచించడం లేదు జనులను మాత్రమే సూచించుచున్నట్టు 15వ వచనం తెలుపుతుంది. [8]"వంశము, భాష, జనము, ప్రజ" అని ప్రకటనలో ఉపయోగింపబడినవి మానవ జాతిని గూర్చి పలుకబడింది. నాలుగు పదాలు ఉపయోగించబడ్డాయి. (నాలుగు కాస్మిక్ నంబరు, సృష్టి అంకె.) ఉదాహరణకు 7:9; 11:9; 13:7; 14:6లను చూడు. ప్రతిసారి వేరైన క్రమం ఉపయోగింపబడింది. గ్రంథం యొక్క చిక్కైన డిజైనుకు యిది మరో ఉదాహరణ. [9]మహా బబులోను వర్ణనను పాత నిబంధనలోని తూరు వర్ణనతో పోల్చి చూడు (యెషయా 23:15–17). [10]వీలైన ప్రతి చోట స్థానిక నాయకత్వాన్ని ఉంచడం రోము యొక్క పాలసీ, స్థానిక ఏలికలు రోమా అధికారులకు లోబడియుంటారనుకో. వీరు సహకరించకపోతే తొలిగింపబడతారు. రోము యొక్క యిష్టాన్ని బట్టి ఏలిన రాజులకు హేరోదు వంశం ఉదాహరణగా ఉంది.

[11]యిర్మీయా 51:7తో పోల్చి చూడు. [12]"ఆత్మయందు" అంటే అర్థమేమైయున్నా (తరువాత ఫుట్‌నోట్ చూడు), దేవదూత యోహానును దేహంతో కొనిపోయాడని ఈ భాగం యొక్క అర్థం కాకపోవచ్చు. ఆలోచనలో, దానివెంట వచ్చే దృశ్యానికి "కొనిపోబడ్డాడు." [13]ఆది భాషలో కేవలం "ఆత్మయందు" అని ఉంది: డెఫినిట్ ఆర్టికల్ ("the") ఉపయోగింపబడలేదు సరిగదా, "spirit" అనేదానికి "S" capital ఉపయోగించాలో లేదో సూచన కూడ చేయబడలేదు, "మనుష్య కుమారుని పోలిన ఒకడు" అని ప్రకటన, 1వ పుస్తకంలో కన్పించే పాఠంలో 1:10 మీద ఉన్న నోట్సు చూడు. ఇదే ప్రయోగం 4:2లోను, 21:10లోను కన్పిస్తుంది. [14]వేశ్య ఎక్కడ ఉందో యోహాను అక్కడికి కొనిపోబడ్డాడని అనేకమంది రచయితలు నమ్ముతారు. ఇది సాధ్యమే, కాని "అరణ్యము" అనేదానికి ముందుగా గ్రంథంలో కన్పించేది గాక వేరే అర్థం దీనికి అవసరమైయుంటుంది. [15]ఆ స్త్రీ "విస్తార జలముల మీద కూర్చుంది" అనేదానికిని, అది "ఎఱ్ఱని మృగము మీద కూర్చున్నది" (3 వ.) అన్నదానికిని వ్యత్యాసం పట్టించుకోనవసరం లేదు. మానవ జాతితో తనకున్న సంబంధాన్ని బట్టి అది విస్తార జలముల మీద కూర్చొనియుంది; సామ్రాజ్యంతో తనకున్న సంబంధాన్ని బట్టి అది మృగముపై కూర్చొనియుంది. దర్శనంలో అలంకారము సరళమైనదిగా ఉంటుంది; ముందు సూచన లేకుండగనే అది మారవచ్చు (9వ వచనంలోనైతే, మృగము యొక్క తలలపై ఆ స్త్రీ కూర్చునట్టు గుప్తం చేయబడింది; కూర్చోడానికి అది అసహజమైన చోటు – అయితే దీన్ని మనం అక్షరార్థంగా తీసికో కూడదు). [16]ఇది ఘటసర్పమని కొందరు తలంచుతారు (దానికి కూడ ఏడు తలలు పది కొమ్ములున్నాయి); గ్రంథాన్ని మనం చదువుకొంటూ పోతూ ఉంటే, మృగము (ఇంపీరియల్ రోమ్) మేలైనట్టు సరిపోతుంది. [17]ఏడు తలలు పది కొమ్ముల యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత కొరకు "తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో" అనే

పాఠాన్ని చూడు, ఈ పుస్తకంలో ముందుగా అది కన్పిస్తుంది. తరువాత 17వ అధ్యాయంలో, ఈ లక్షణాలు ఏ ప్రత్యేకమైన ప్రాధాన్యతను పొందేది లేదు. తరువాత పాఠాన్ని చూడు. [18]"ఎఱ్ఱని" అని 12:3లో తర్జుమా చేయబడిన గ్రీకు పదం 17:3లో "రక్త వర్ణము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం ఒక్కటే కాదు; ఈ సందర్భంలో అవి పర్యాయ పదాలుగా తలంచవచ్చు. "ఎఱ్ఱని" రంగుకుండే సింబాలిక్ ప్రాముఖ్యత కొరకు, "నీ శత్రువుని ఎరుగు" అని ప్రకటన, 3వ పుస్తకంలో కన్పించే పాఠాన్ని చూడు. [19]13వ అధ్యాయాన్ని మనం చదివినప్పుడు, "దేవదూషణకరమైన పేర్లు" అనేవి చక్రవర్తి మనకు అన్వయింపజేసికొన్న దైవికమైన బిరుదులని అనుకున్నాం. మృగము "దూషణకరమైన పేర్లతో నింపబడియున్నదన్న" వాస్తవం దేవదూషణకొరకు వినియోగించే పేర్లు సామ్రాజ్యమంతటికి వ్యాపించియున్నట్టు సూచించవచ్చు. [20]ప్రస్తుతానికి, బబులోను అధికారంలో ఉంది. ఈ అధ్యాయంలో తరువాత, మృగము దానిమీదికి తిరుగుతుంది.

[21]"మర్మము" అని క్రొత్త నిబంధనలో ఉపయోగింపబడిన పదానికి, బయలుపరచబడకుండ ఎరుగలేం అనే అర్థమిస్తుంది. ప్రకటన, 3వ పుస్తకంలో కన్పించే "పెద్ద సందేశంతో చిన్న పుస్తకం" అనే పాఠంలో 10:7పై నోట్సు చూడు. 17:5లోని "మర్మము" దానివెంట వచ్చే పేరుగాని, లేదా ఆ పేరులో భాగం గాని అయ్యుండవచ్చు. KJV ఆ పేరులో భాగాన్ని తీసికొంటుంది, ఆ పదాన్ని వర్ణించే పేరుగా NASB తీసికొంటుంది. ఎటు చూచినా, ఆ వేశ్య పేరు సింబాలిక్‌గానే తీసికోవాలి గాని అక్షరార్థంగా కాదు. [22]ఉదారంగుకు లూకా 16:19 చూడు. ఆయన హేళన చేయబడినప్పుడు ప్రభువైన యేసుకు ధరింపజేసిన అంగీ "ఎఱ్ఱనిదని" ఒక చోట ఉంది (మత్తయి 27:28, 29). అద్దకం ఖరీదైనదిగను, ధూమ్రవర్ణంగాని ఎఱ్ఱని రంగు వస్త్రాలు ఖరీదుగా ఉంటాయి. [23]పుస్తకంలో ముందుగా "మధ్యాకాశపు ప్రసంగ వేదిక" అనే పాఠంలో 14:8 మీద నోట్సు చూడు. [24]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 92. [25]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 273. [26]James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 103. [27]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 220. ఈ కొండలేవంటే Palatine, Capitoline, Quirinal, Aventine, Esquiline, Viminal, and Caelian. రోమీయుల ఫోరం Palatine and Capitoline కొండల మధ్య. [28]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 350. లోకంలోని యితర పట్టణాలు ఏడు కొండల మీద కట్టబడినట్టు చెప్పబడింది. అది నిజమే అయినా, ప్రకటన 17లోని వివరాలన్నీ "సరిగా" వర్తించిన మనస్సుకు వచ్చే పట్టణం, రోము. కొద్దిమంది వ్యాఖ్యానకర్తలు కోట్ చేసినవి అనేకమైనవాటిలో మాదిరియైనవి. [29]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 85. మహా బబులోను వేశ్య, తన భర్తకు (దేవునికి) అపనమ్మకముగానున్న వ్యభిచారిణి కాదు. 17నుండి 19 అధ్యాయాలవరకు అది "మత సంబంధమైన" వ్యక్తిగా చిత్రింపబడలేదు, కాని వర్తక సంబంధమైనది, రాజకీయ సంబంధమైనదే: పేరు ప్రఖ్యాతులను ధనాన్ని ఆరాధించే దాని మతం మతం కానిది. [30]Frank Pack, *Revelation,* Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 16. తరాలకు ముందు, "మహా బబులోను" అనేది రోమన్ కథోలిక్ సంఘాన్ని సూచిస్తుందనే వ్యాఖ్యానముండేది. ఈలాటి వర్తింపుకు నాకు ఏలాటి ఆక్షేపణ లేదు దేవుని మార్గంనుండి మనలను బయటికి నడిపించే సాతాను ప్రయత్నాలలో యిది "చెరచు" వాటిలో ఒకటి. అయినా కథోలిసిజం అబద్ధ ప్రవక్తతో సరిగా పోల్చబడతాడు. ముందు పుస్తకంలో కన్పించే "మహా మోసగాడు" అనే పాఠంలో చూడు.

[31]Clarence E. Macartney, *Macartney's Illustrations* (New York: Abingdon Press, 1965), 413-14. [32]"Amazed" అని (New Living Translation) లేక "wondered" అని (NASB) 17:6లో తర్జుమా చేయబడిన పదం 13:3లో మృగము వైపు చూచి ఆశ్చర్యపడినవారిని వర్ణిస్తుంది. [33]*Porn-* "fornication" ("immorality" అని NASBలో తర్జుమా చేయబడిన మాటలకు మూలమే కాదు), "harlot" వేశ్య అనేదానికి కూడ అది మూలమే. ఆది భాషలో *porn-* అనేది 1, 2, 4, 5 వచనాల్లో అయిదు సార్లు కన్పిస్తుంది. కొన్ని తర్జుమాలు *porn-* అనేదాన్ని ఈ వచనాల్లో "adulteries" అని తర్జుమా చేస్తాయి, "adultery" వ్యభిచారానికి వేరే గ్రీకు పదముంది. [34]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 159. [35]నొసళ్లయందు వ్రాయబడిన పేర్లకు (గురుతులకు, ముద్రలకు) మనకు పలు ఉదాహరణలున్నాయి (3:12; 7:3; 9:4; 13:17; 14:1; 22:4). వేశ్య

పేరు తలమీద కాకుండ నేరుగా దాని నొసటిమీద వ్రాయబడియుండవచ్చు. [36]"ఏహ్యమైనవి" అనేది లేఖనాల్లో తరచుగా విగ్రహారాధనకు, దానికి సంబంధించిన కార్యకలాపాలకు వాడబడింది (ద్వితీయోపదేశకాండము 32:16; 2 రాజులు 21:11; యిర్మీయా 44:22). చక్రవర్తి ఆరాధనలో విగ్రహారాధన విడదీయలేని భాగమైయుంటుంది. [37]ఈ పదానికి అర్థంగల ప్రాంతంలో నివసిస్తుంటే, "వ్యభిచారము పరిశుభ్రం చేయి" అని వాడు. [38]లేఖనాల్లో, వేశ్య అనేది మానని చెడ్డకు, పేరెత్తిన అవిధేయతకు ఉదాహరణయై ఉంది (ఉదాహరణకు, సామెతలు 5:3–5; 23:27, 28; యిర్మీయా 5:7, 9; హోషేయ 3:3; 1 కొరింథీయులకు 6:15, 16 చూడు) వేశ్య పాపము లైంగిక పాపముల సాధారణ శిక్షావిధిలో చేర్చబడింది (ఉదాహరణకు, గలతీయులకు 5:19). వేశ్యా పాపానికి సంబంధించి రెండు సంగతులు నొక్కి చెప్పవలసియుంటుంది: (1) అది మహా గొప్ప పాపాల్లో ఒకటి కాదు (కొందరు అలా నమ్ముతున్నట్లున్నారు), కాని అది ఆత్మను శిక్షావిధికి లోనుచేసే పాపమే. (2) వేశ్య తన వృత్తిని మానుకొని, మారుమనస్సు పొంది దేవునివైపు తిరిగితే, తాను క్షమింపబడుతుంది (1 కొరింథీయులకు 6:9–11; హెబ్రీయులకు 11:31 చూడు; యాకోబు 2:25). [39]దేవాలయపుటారాధన (చక్రవర్తి ఆరాధనతో చేర్చి) లైంగిక పాపం తప్పక ఉంటుంది. [40]Mounce, 307.

[41]"వేశ్యావృత్తి" అనేది సాధారణమైన భావంలో, "ఒకని సామర్థ్యం, తలాంతులు, పేరును పనికిమాలినవాటికి ఉపయోగించవచ్చు." [42]ఈ వాక్యం, దీని తరువాత మూడు Hailey, 343నుండి సేకరించబడ్డాయి. [43]12వ అధ్యాయంలో ఉన్న స్త్రీకి వ్యతిరేకంగా ఈ వేశ్య ఉంది. ఆ స్త్రీ సంఘమునకు ప్రతినిధికరిస్తుంది. [44]ఇతర వ్యత్యాసాలను చూడవచ్చు: వధువు శ్రమపడుతుండగా వేశ్య హెచ్చింపబడింది మొదలగునవి. రెండింటిని పట్టణాలని పిలువబడింది ఒకటి "క్రొత్త" బబులోను రెండవది "క్రొత్త యెరూషలేము." వధువు సంఘమును (విశేషముగా, సంఘములోని నమ్మకమైనవారిని) సూచిస్తుంది. [45]"పరిశుద్ధులు," "సాక్షులు" అనేవారి మధ్య వ్యత్యాసం చూపకూడదు – ఎందుకంటె రెండు గుంపులవారు వేశ్యచే చంపబడ్డారు. రోముచే హతసాక్షులుగా చేయబడిన ప్రతి క్రైస్తవుడనడానికి యిది పద్య రూపంలో చెప్పడమయ్యింది. [46]ఈ ప్రతిపాదన Daniel Russell, *Preaching the Apocalypse* (New York: Abingdon Press, 1935), 197నుండి సేకరించబడింది. [47]Tacitus *Ann* 15.44. Quoted in Mounce, 310. Cornelius Tacitus (A.D. c.56-c.115) రోమా సెనెటర్, మహా గొప్ప రోమా చరిత్రకారులలో ఒకడు. డొమిషియన్ యొక్క నియంతృత్వపు ఏలుబడి కాలమంతటిలో జీవించాడు. "రోమా చక్రవర్తియైన Messalina చిన్ననాటనే నీచమైన దిగజారిన చెడు నడతగలదై మారువేషములో బహిరంగమైన వేశ్యా కొంపల్లో పని చేయడం ప్రాచీన రాజ నగరులో గల అవినీతి అగాధములకు సూచనగా ఉందని కూడా" Mounce గుర్తించాడు. (Ibid.) [48]Quoted in William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 145. Lucius Annaeus Seneca (c.4 B.C.-A.D. 65) was one of the most broadly influential philosophical writers in the Greek Stoic tradition. [49]Swete, 217. [50]J. W. Roberts, *The Revelation to John* (*The Apocalypse*), The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 136.

[51]David F. Burgess, comp. *Encyclopedia of Sermon Illustrations* (St. Louis: Concordia Publishing House, 1988), 186నుండి సేకరించబడింది. [52]ఈ పాఠం ప్రసంగంగా ఉపయోగించినట్లయితే, ప్రభువుకు ఎలా లోబడాలో నీ శ్రోతలకు తెలుపు. దేవుడు వారిని దీవించునట్లు "దేవుని సమీపించడానికి" నీ శ్రోతలను నీవు ప్రోత్సహించవచ్చు (యాకోబు 4:8). క్రీస్తులోనికి బాప్తిస్మం పొందనివారు అలా చేయనవసరం ఉంటుంది (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:36–38; గలతీయులకు 3:26, 27). నులివెచ్చగా మారిన క్రైస్తవులు ప్రభువునకు ఆయన సంఘానికి పునరుద్ధరింపబడవలసియుంటుంది (అపొస్తలుల కార్యములు 8:22; గలతీయులకు 6:1; యాకోబు 5:16).

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఘటసర్పము యొక్క ముగ్గురు మిత్రులను పేర్కొనుము. (సాతాను తన చిత్తాన్ని చేయించుకొనడానికి) ఏ మూడు విధానాలను అనుసరిస్తాడు ఏవి ప్రాతినిధ్య మిస్తాయి?

2. మహా వేశ్యచే చెరపబడకుండునట్లు పాఠంలో మూడు సిఫారసులు చేయబడ్డాయి. వాటిలో మొదటిది ఏది? శోధన బహు "శోధనకరంగా" ఉంటుందంటే నీవు ఏకీభవిస్తావా?
3. 1వ వచనంలో ఉన్న "విస్తార జలములు" అనేదాని భావమేమి?
4. ఆ స్త్రీ ఎర్రని మృగంమీద కూర్చుంది. పాఠం ప్రకారం యోహాను దినాల్లో ఆ మృగము దేనికి ప్రాతినిధ్యమిస్తుంది?
5. వేశ్య "మహా బబులోను." బబులోను చరిత్రను గూర్చి నీకు ఏమి తెలుసో చెప్పు. బబులోను యూదుల మనస్సులో దేన్ని సూచిస్తుంది?
6. 17వ అధ్యాయంలోను "మహా బబులోను" ఎవరిని లేక దేనిని సూచిస్తుంది? సాధ్యమైన కొన్ని అవకాశాలేవి? పాఠం ప్రకారం, యోహాను దినాల్లో మహా బబులోను దేన్ని సూచించేది? నీవు ఏకీభవిస్తావా, ఏకీభవించవా?
7. పాఠం ప్రకారం, మన మార్గాన్ని శోధనలతో నింపుతున్న దేవుడు లేని లోకాన్ని నేడు మహా బబులోనుగా గుర్తిస్తాం. శోధన, దాని విన్నపాన్ని చర్చించు. సాతాను నీ బలహీనతలనెరిగి వాటిని సొమ్ము చేసికోవాలనుకుంటాడు అంటే నీవు అంగీకరిస్తావా?
8. మహా వేశ్యచే పాడుచేయబడకుండడానికి గాను, చేయబడిన రెండవ సిఫారసు ఏమి?
9. లోకంచే వేశ్యావృత్తి అనుకూలమైన వెలుగులో పెట్టబడింది, అయితే బైబిలు దాన్ని గూర్చి ఏమి బోధిస్తుంది? వేశ్య "క్షమింపబడని పాపం" చేసిందా? వేశ్యావృత్తిలోనిది రక్షింపబడగలదా? అయితే, ఎలాగు?
10. లైంగిక వేశ్యా సాంగత్యం కాకుండ వేరే "వేశ్యా సాంగత్యం" మనం కలిగియుండ వీలుంటుందా? ఇది సంభవింపగల కొన్ని మార్గాలేవి?
11. మహా వేశ్యచే చెరపబడకుండ తప్పించుకునే మూడవ సిఫారసు ఏమి?
12. ప్రకటన 17, 18లకు 1 యోహాను 2:15–17 మంచి సంగ్రహమని చెప్పబడింది. ఈ భాగాన్ని, మన జీవితాలకు దాని వర్తింపును చర్చించు.



వేశ్యలకు మరియు భూమిలోని ఏహ్యమైనవాటికి తల్లి (17:5)